TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

సంపుటి : 01 సంచిక : 217 | ఆదివారం 13-04-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

## ‘భూభారతి’పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు: సీఎం రేవంత్



హైదరాబాద్: ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్‌ను రూపకల్పన చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భూభారతి పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈ నెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్‌ను అందుబాటలోకి తీసుకురానుంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు. భూభారతి పోర్టల్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు.

## ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని కాపాడాం



2 లో

- కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూములు ప్రైవేటుపరంగా మారకుండా రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలిపారు.
- ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని చెప్పారు.
- కొందరు ఏఐ ఫేక్ వీడియోలు సృష్టించి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.
- హెచ్‌సీయూ పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయంటూ అవాస్తవాలు ప్రచారం చేశారని అన్నారు.





- “సన్నబియ్యం మోడీది” అంటూ బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని విమర్శించారు.
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు.
- కేంద్రం దక్షిణాది ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులను ఉత్తరాది రాష్ట్రాలకు పంపుతోందని ఆరోపించారు.
- సోనియాగాంధీ గారు గొప్ప నాయకురాలిగా కొనియాడారు.
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలా పోరాటం చేయగలవాళ్లమని వ్యాఖ్యానించారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో పర్యటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సన్నబియ్యం పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం మోడీది అని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారని.. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు. కేంద్రం మనం కట్టే పన్నులు ఉత్తరాదికి పంచుతోందని అన్నారు వివేక్ వెంకటస్వామి. సోనియాగాంధీ గారు గొప్ప మనిషి అని.. అధికారంలో ఉండి ప్రతిపక్షంలో ఉన్నట్టు పోరాటం చెసెవాల్లమని అన్నారు.

అంబేద్కర్ మనందరికి దారి చూపించాడని.. ఇన్ని విగ్రహాలు ఎందుకు పెడుతున్నారని అనుకుంటారు కానీ.. ఆయన విగ్రహం చూసినప్పుడు అందరికి ఆదర్శంగా.. చదవాలి అనిపించేలా ఉంటుందని అన్నారు. కాకా వెంకటస్వామి గారి సూచన తో దాదాపు 120 కి పైగా విగ్రహాలు నెలకొల్పానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జై బాపు జై సంవిధాన్ నినాదం తీసుకుందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 900 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిందని అన్నారు. పేజి 2లో

## కేటీఆర్ మాటల్లో వాస్తవం లేదు: చామల కిరణ్‌కుమార్



హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీఆర్ నోటికొచ్చినట్లుగా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీజీఐఐసీకి పేజి 2లో

## వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య (85) మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



2 లో

## మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ..

### సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



- చిన్నకోడూరు మండలంలో 5,300 మందికి మాత్రమే రుణమాఫీ.
- 7,352 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగలేదని ఆరోపణ.
- రాష్ట్రంలో ఏ గ్రామంలో అయినా 100% రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ముక్కునేలకు రాసి రాజీనామా

2 లో

## శాఖ నుంచి 42 వేసవి ప్రత్యేక రైళ్లు.. వివరాలు ఇవే!



- విశాఖపట్నం నుంచి వివిధ ప్రాంతాలకు రైల్వే శాఖ వేసవి ప్రత్యేక రైళ్లు నడపనుంది. ఆ వివరాలు ఇవీ..

ఇంటర్నెట్ డెస్క్: వేసవి రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను నడిపేందుకు సిద్ధమైంది. విశాఖ-బెంగళూరు, విశాఖపట్నం- తిరుపతి, విశాఖపట్నం- కర్నూలు సిటీ మధ్య మొత్తం 42 వేసవి వీక్లీ ప్రత్యేక రైళ్లను నడపనుంది. పేజి 2లో

## పాస్టర్ ప్రవీణ్ బైక్‌ను ఏ వాహనమూ ఢీకొనలేదు..

కీలక విషయాలు వెల్లడించిన ఐజీ



2 లో

## వారంలోగా క్షమాపణ చెప్పాలి.. భారాస నేతకు టీజీపీఎస్సీ నోటీసులు

- భారాస నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆగ్రహం వ్యక్తం చేసింది.

2 లో



# సంపాదకీయం

## రాణా గుప్పిట కీలక రహస్యాలు!



పదిహేడేళ్ల క్రితం ముంబై మహానగరంలో 10 మంది ఉగ్రవాదులు 78 గంటలపాటు విచక్షణా రహితంగా దాడులకు తెగబడి 166 మంది ప్రాణాలు బలితీసుకున్న ఘోర ఉదంతంలో కీలక కుట్ర దారైన తహవ్వుర్ రాణా ఎట్టకేలకు మన దేశంలో అడుగుపెట్టాడు. రానున్న 18 రోజుల్లో మన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కస్టడీలో అతగాడు ఆ ఘోర ఉదంతానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇస్తాడన్నది చూడాలి. ఆ ఉగ్రవాదులు బాంబులూ, ఇతర మారణాయుధాలతో పాకి స్తాన్‌లోని కరాచీ నుంచి సముద్ర మార్గంలో ముంబై చేరుకుని ఆ నగరంలో అనేకచోట్ల తుపాకు లతో, గ్రెనేడ్లతో చెలరేగిపోయారు.ఆ దాడుల్లో సాధారణ పౌరులూ, కర్కరే వంటి పోలీస్ ఉన్నతాధి కారులూ ప్రాణాలు కోల్పోయారు. తొమ్మిదిమంది ఉగ్రవాదులను భద్రతాదళాలు హత మార్చగా, ఉగ్రవాది కసబ్ పట్టుబడ్డాడు. విచారణానంతరం 2012లో అతన్ని ఉరితీశారు. రాణా వెల్లడించేఅంశాలు మన నిఘా వర్గాల దగ్గరున్న సమాచారంతో ధ్రువీకరించుకోవటానికీ, మరో ఉగ్రవాది, ప్రస్తుతం అమెరికా జైల్లో ఉన్న డేవిడ్ హెడ్లీపై మరిన్ని వివరాలు రాబట్టడానికీ తోడ్పడుతాయి.రాణా అప్పగింత అతి పెద్ద దౌత్యవిజయమని మన ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అటు అమెరికా కూడా ఉగ్రదాడుల్లో హతమైనవారికీ, ఇతర బాధితులకూ న్యాయం చేకూర్చటంలో ఇది కీలకమైన ముందడుగని ప్రకటించింది. కావచ్చు. అయితే కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి జీకే పిళ్లై చెబుతున్నట్టు 'అతగాడి దగ్గర చెప్పడానికేం లేదు గనుకనే...' అప్పగించారా? రాణా పాత్ర కూడా తక్కువేం కాదు. దాడులకు పక్షం రోజుల ముందు భార్యతో కలిసి ముంబైలో చాలా ప్రాంతాలు వెళ్లి చూశాడు.అతను ఎంపిక చేసిన ప్రాంతాలను హెడ్లీ భార్యాసమేతంగా వచ్చి తనిఖీ కూడా చేశాడు. ఇంచుమించు ఆ ప్రాంతాల్లోనే ఉగ్రవాదుల దాడులు జరిగాయి. రాణా ముంబైతోపాటు ఢిల్లీ, కొచ్చి వంటి నగరాలకు కూడా పోయాడు. 1971 నాటి యుద్ధవీరులకై నిర్మించిన ముంబైలోని జల వాయు విహార్ హౌసింగ్ కాంప్లెక్స్‌లో భార్యతో కలిసి బస చేశాడు. ఆ కాంప్లెక్స్ పేల్చివేతకు అవకాశం ఉందా లేదా చూసుకుని, అసాధ్యమని నిర్ణయించుకున్నాక భారత్ నుంచి వెళ్లిపోయాడని అంటారు.పిళ్లై వాదన పూర్తిగా కొట్టిపారేయదగింది కాదు. ఎందుకంటే ఈ మొత్తం వ్యవహారంలో రాణాతో పోలిస్తే అసలు సిసలు కుట్రదారు డేవిడ్ కోల్మన్ హెడ్లీ. ప్రస్తుతం రాణా అప్పగింత కీలకమైన ముందడుగుగా చెబుతున్న అమెరికా హెడ్లీ విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నది? ఎందుకంటే అతగాడు అమెరికా మాదకద్రవ్య నియంత్రణ విభాగం (డీఈఏ) ఏజెంట్‌గా పని చేశాడు. అదే సమయంలో ఐఎస్ఐకీ, లష్కరే తొయిబా (ఎల్ఈటీ)కీ కూడా ఏజెంట్‌గా ఉన్నాడు. ఇవన్నీ అమెరికా నిఘా సంస్థలకూ తెలుసు. అంతేకాదు... ముంబై మారణకాండ పథక రచన మొదలుకొని అన్ని విషయాలపైనా అమెరికా దగ్గర ముందస్తు సమాచారం వుంది. ఆ సంగతలా వుంచి భారత్‌లో సేకరించిన సమస్త సమాచారాన్నీ, ముంబైకి సంబంధించిన జీపీఎస్ లోకేషన్‌లనూ హెడ్లీకి రాణా అందించాడు. దాని ఆధారంగానే కొలాబా తీరప్రాంతంలోని బధ్వర్ పార్క్ దగ్గర ఉగ్రవాదులు బోట్లు దిగారు. రాణా ఇచ్చిన సమాచారాన్ని హెడ్లీ పాకిస్తాన్ పోయి అక్కడ ఐఎస్ఐ తరఫున తనతో సంప్రదిస్తున్న మేజర్ ఇక్బాల్ అనే వ్యక్తికి అందజేశాడని ఇప్పటికే మన నిఘా సంస్థలకు రూఢి అయింది. ఉగ్రవాదులకు ఐఎస్ఐ ఇచ్చిన శిక్షణేమిటో హెడ్లీకి తెలుసు. వీటిపై అమెరికా భద్రతా సంస్థలకు క్షుణ్ణంగా తెలిసినా మన దేశాన్ని ముందే ఎందుకు అప్రమత్తం చేయలేదన్న సంశయాలున్నాయి. ఇది బయటపడుతుందన్న ఉద్దేశంతోనే అమెరికా ఏవో సాకులు చెబుతోందన్నది వాస్తవం.

సందేహం లేదు... రాణా కన్నా హెడ్లీ అత్యంత కీలకమైనవాడు. అతను ఎల్ఈటీలో చేరడమే కాక, ముంబై దాడులకు పన్నాగం పన్నిన ఉగ్రవాదులు హఫీజ్ సయీద్, లఖ్వీల దగ్గర శిక్షణ తీసుకున్నాడు. ముంబై దాడుల సమయంలో దగ్గరుండి చూస్తున్నట్టుగా ఉగ్రవాదులకు ఎప్పటి కప్పుడు ఫోన్‌లో లఖ్వీ ఆదేశాలివ్వటం వెనక హెడ్లీ ప్రమేయం వుంది. తమకు ఏజెంటుగా పని చేసినవాడిని అప్పగించరాదని అమెరికా భావించటం మూరత్వం. అదే పని భారత్ చేస్తే అంగీకరించగలదా? హెడ్లీని అప్పగిస్తే తమ గూఢచార సంస్థల నిర్వాకం బయటపడుతుందని అది సంకోచిస్తున్నట్టు కనబడుతోంది. రాణా అప్పగింత ప్రక్రియ తమ హయాంలోనే మొదలైందని గర్వంగా చెబుతున్న కేంద్ర మాజీ మంత్రి చిదంబరం హెడ్లీ విషయంలో ఎందుకు విఫలమయ్యారో చెప్పాలి. వికీలీక్స్ పత్రాలు ఈ సంగతిని చాన్నాళ్ల క్రితమే వెల్లడించాయి. హెడ్లీ అప్పగింతకు పట్టుబట్టవద్దని అప్పటి మన జాతీయ భద్రతాసలహాదారు ఎంకే నారాయణన్‌ను నాటి అమెరికా రాయబారి తిమోతీ రోమెర్ కోరినట్టు అందులో ఉంది. అలా అడిగినట్టు కనబడకపోతే తమకు ఇబ్బందులొస్తాయని నారాయణన్ బదులిచ్చినట్టు కూడా ఆ పత్రాల్లో ఉంది.హెడ్లీ ఎలాంటివాడో అతని కేసులో 2009లో తీర్పునిచ్చిన అమెరికా న్యాయమూర్తే చెప్పారు. 'హెడ్లీ ఉగ్రవాది. అతని నుంచి ప్రజలను రక్షించటం నా విధి. మరణశిక్షకు అన్నివిధాలా అర్హుడు.

## వారంలోగా క్షమాపణ చెప్పాలి.. భారాస నేతకు టీజీపీఎస్సీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: భారాస నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరువు నష్టం దావా వేసింది. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ఫలితాల విషయంతో తప్పుడు ఆరోపణలు చేశారని రాకేశ్‌రెడ్డికి కమిషన్ నోటీసులు ఇచ్చింది. వారంలో రోజుల్లో సమాధానమిచ్చి క్షమాపణలు చెప్పాలని కమిషన్ డిమాండ్ చేసింది. లేదంటే పరువునష్టం, క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. ఇకపై భవిష్యత్తులో ఎలాంటి ఆరోపణలు చేయొద్దని రాకేశ్‌రెడ్డికి సూచించింది.

## వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య (85) మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. " లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి" అంటూ రాసుకొచ్చారు.

## శాఖ నుంచి 42 వేసవి ప్రత్యేక రైళ్లు.. వివరాలు ఇవే!

మొదటిపేజీ తరువాయి


ఏప్రిల్ 13 నుంచి మే నెలాఖరు నుంచి ఈ రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి.

**విశాఖపట్నం-బెంగళూరు (14)**

విశాఖపట్నం- బెంగళూరు (ట్రైన్ నం.08581/08582) ఆది వారం, తిరుగు ప్రయాణంలో సోమవారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడురు, రేణిగుంట, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయి.

**విశాఖపట్నం- తిరుపతి (14)**

విశాఖపట్నం నుంచి తిరుపతికి (08547) ప్రతి బుధవారం, తిరుగు ప్రయాణంలో (08548) గురువారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలోఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి.

**విశాఖ-కర్నూలు సిటీ (14)**

ప్రతి మంగళవారం విశాఖ నుంచి కర్నూలు సిటీకి (08545), తిరుగు ప్రయాణంలో బుధవారాల్లో (08546) రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, డోన్ స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఈ రైళ్ల తేదీల వివరాలు వెల్లడయ్యాయి గానీ, ఏ సమయానికి బయల్దేరతాయనే వివరాలు వెల్లడించలేదు.

## 'నేషనల్ హెరాల్డ్' కేసు.. ఈడీ కీలక చర్యలు



నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' (%జుణ%) ప్రకటించింది. దిల్లీ, ముంబయి, లఖ్‌నవూల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది.

**నేషనల్ హెరాల్డ్... ఇదీ అసలు వివాదం!**

ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

## సన్న బియ్యం మోడీ ఇస్తే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదు: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని.. కేసీఆర్ ఎక్కడా సరిగా డబుల్ బెడ్రూం ఇళ్ళు కూడా కట్టలేదని.. కోడళ్లు, కూతురికి వందల ఎకరాలు ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని అన్నారు. ఇప్పుడు సన్న బియ్యం ఇస్తామని ఎవరూ ఊహించలేదని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం మాఫియా నడిచిందని అన్నారు వివేక్ వెంకటస్వామి. రాజీవ్ గాంధీ యువ వికాసం ద్వారా యువకులకు మేలు జరుగుతుందని.. ప్రజాపాలన ద్వారా రేవంత్ రెడ్డి గారు అందరికి మంచి చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.

## మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ.. సీఎం రేవంత్ పై హరీష్ రావు విమర్శలు

మొదటిపేజీ తరువాయి
సిద్దిపేట: సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను శనివారం (ఏప్రిల్ 12) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట్ చిన్నకోడూరు మండలంలో రుణమాఫీ జరిగిన రైతులు 5,300 మంది ఉంటే.. ఇంకా 7,352 మందికి రుణమాఫీ జరగలేదన్నారు.

రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నా.. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా చెల్లిస్తామని బడ్జెట్లో నిధులు కూడా కేటాయించి మొండి చేయి చూపించిందని.. ప్రభుత్వం నిజంగా పంటల బీమా చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని విమర్శించారు.

ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలని, వచ్చే వాన కాలంలో విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, 25 వేల ఇన్పుట్ సబ్సిడీ ఎకరానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెట్లు నరికే రేవంత్ రెడ్డి.. చెట్లు నాటే వనజీవి రామయ్యకు సంతాపం తెలపడం అంటే హంతకుడే సంతాపం తెలిపినట్టుందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు పనుల వల్ల అధికారులు బలయ్యే పరిస్థితి ఏర్పడిందని.. ఉద్యోగాలు పోయి అధికారులు జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ బైక్‌ను ఏ వాహనమూ ఢీకొనలేదు..

మొదటిపేజీ తరువాయి
రాజమహేంద్రవరం: పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టినట్లు ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. "ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబసభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయి.

ప్రవీణ్ శరీరంలో మద్యం ఆనవాళ్లు

ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పింది. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు.

ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారు" అని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు.

## కేటీఆర్ మాటల్లో వాస్తవం లేదు: చామల కిరణ్‌కుమార్

మొదటిపేజీ తరువాయి
ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీజీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీజీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

## ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని కాపాడాం

మొదటిపేజీ తరువాయి


హైదరాబాద్: ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# హనుమాన్ విజయ యాత్ర ర్యాలీని ప్రారంభించిన ఎంపీ అరవింద్

## - జై[శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన ఇందూర్ నగరం

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) ఏప్రిల్ 12:**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో హనుమాన్ శోభయాత్రను శ్రీ నీలకంటేశ్వర ఆలయం వద్ద నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ శనివారం మధ్యాహ్నం ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తతో పాటు హనుమాన్ భక్తులు , హనుమద్దీక్ష స్వాములు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. హనుమాన్ విజయాత్ర ర్యాలీ సందర్భంగా నగరం కాషాయవర్ణమైంది. కాషాయద్వజాలను ధరించిన దీక్ష స్వాములు, భక్తులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. శ్రీరాముని, ఆంజనేయస్వామి ప్రతిమలతో రథం వెంటరాగా నగరంలోని న్యాల్ కల్ చౌరస్తాలో గల హనుమాన్ మందిరం వరకు ర్యాలీ సాగింది.





వందలాది మంది భక్తులతో శోభయాత్ర భారీగా కొనసాగింది. యువకులు జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినదిస్తూ శోభయాత్రలో నృత్యాలు చేశారు. హనుమాన్, శ్రీరాముడు, చత్రపతి శివాజి, శివుడు, దత్తాత్రేయుడు, తెలంగాణ తల్లి విగ్రహాలతో భారీ గా శోభయాత్ర సాగింది. శోభయాత్ర ప్రాంతాల్లో ప్రజలు భారీగా తరలివచ్చారు. భక్తుల కోసం పలు స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో శీతలపానియాలు అందజేశారు. అదేవిధంగా నగరంలో జరిగే హనుమాన్ విజయాత్ర కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్య ఆత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశారు. విజయ యాత్ర జరిగే ప్రాంతాలను ట్రాఫిక్ రద్దీని పురస్కరించుకొని వాహనాలను దారి మళ్లించారు. పలు ప్రాంతాల్లో దుకాణ సముదాయాలను మూసి వేయించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పరిధిలో 1300 మంది పోలీసులతో బందోబస్తు పర్యవేక్షిస్తున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.

# ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు ) ఏప్రిల్ 12 :**



హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నియోజకవర్గంలో పలు ఆంజనేయ స్వామి ఆలయలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు. రామభక్తుడు, వాయునంద నుడు, పవనసుతుడు అయిన ఆంజనేయుడి అనుగ్రహం ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని హనుమంతుడి దీవెనలతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే సంజయ్ కోరుతున్నారని అన్నారు.

# మద్యం సేవించి వాహనం నడపడం నేరం

## - చట్టపరమైన చర్యలు తప్పవు

**వరంగల్ (మన వెలుగు) ఏప్రిల్ 12 :**




మద్యం సేవించి వాహనం నడపడం నేరం.. చట్టపరమైన చర్యలు తప్పవు మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగా గాని, పరోక్షంగా గాని రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కంకణాల రాజేశ్వర్





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 12 :**

ప్రముఖ సామాజిక కార్యకర్త,జీవితమంతా మొక్కలు నాటేందుకే గడిపిన ప్రకృతి ప్రేమికుడు దరిపెల్లి రామయ్య(85) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఏప్రిల్ 12 శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో అకాల మరణం చెందడం దురదృష్టకరమని ప్రముఖ చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ దరిపల్లి రామయ్య 1937 జూలై 1న ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన లాలయ్య,పుల్లమ్మ దంపతులకు జన్మించారు. రామయ్య భారీగా మొక్కలను పెంచడం వల్ల వనజీవి రామయ్య గా,చెట్ల రామయ్యగా,ట్రీస్ రామయ్య గా ప్రసిద్ధి పొందారన్నారు. పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషికి పలు అవార్డులు వరించాయని, రామయ్య 10వ తరగతి వరకు విద్యను అభ్యసించారన్నారు. రామయ్య భార్య పేరు జానకమ్మ అని, వారికి నలుగురు సంతానంలో ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి అని అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా సామాజిక అడవుల పెంపకం,నిరంతరం ప్రచారకర్తగా పనిచేశారు. ఖమ్మం జిల్లా చుట్టూ ప్రక్కల 100 వేల ఎకరాలకు పైగా కోటి మొక్కలు నాటిన వ్యక్తిగా ఘనత పొందారన్నారు. మానవ శ్రేయస్సుకు విత్తనమే పరిష్కారమని విశ్వసించిన రామయ్య భౌతికంగా లేరంటే విశ్వసించలేకపోతున్నానని కంకణాల రాజేశ్వర్ వాపోయారు. 1995లో సేవా అవార్డు,2005లో వనమిత్ర అవార్డు,2015 లో పద్మశ్రీ,యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 2017లో పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం మార్చి 30, 2017 లో జరిగిన రాష్ట్రపతి భవన్ లో పౌర పెట్టుబడి కార్యక్రమంలో రామయ్యకు అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పద్మశ్రీ అవార్డును ప్రధానం చేశారని అన్నారు. అంతేకాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం వనజీవి రామయ్య జీవితాన్ని 9వ తరగతి తెలుగు పుస్తకంలో పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. తెలంగాణలో 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో వనజీవి కృషిని పాఠ్యాంశంగా పిల్లలకు బోధిస్తున్నారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోకసంద్రంలో మునిగిపోయారు. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు కంకణాల రాజేశ్వర్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ





## - కమాండ్ కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరాల ద్వారా వీక్షనలి
## - 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) ఏప్రిల్ 12**

నిజామాబాద్ నగరంలో హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పోలీసు కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. శనివారం నగరంలోని నీలకంఠేశ్వర్ దేవాలయం నుండి ఆర్ఆర్ చౌరస్తా వరకు గల జరిగే శోభయాత్రను సీపీ పర్యవేక్షించారు. కంఠేశ్వర్ వద్ద నుంచి ప్రారంభమైన శోభయాత్రలో సీపీ పాల్గొని పోలీసు అధికారులకు, సిబ్బందికి బందోబస్తుపై సలహాలు, సూచనలు ఇచ్చారు. బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని,ఎవరు కూడా ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి రూమర్సులను నమ్మకూడదని,శోభయాత్ర పూర్తిగా సీసీ కెమెరాల నిఘా మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో ఏర్పాటు చేసినటువంటి దాదాపు 225 సీసీ,కెమెరాల ఫుటేజ్ విభాగము ద్వారా హనుమాన్ శోభయాత్రను వీక్షించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## - అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 12 :**

నిజామాబాద్, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. నవీపేట్ మండలం నాగేపూర్, నిజాంపూర్, నాలేశ్వర్, నవీపేట్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు. కాగా, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# అవాంఛనీయ ఘటనలకు జరగకుండా చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత





## - నిరంతరం సిబ్బందికి వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు చేస్తూ భక్తులకు సులభంగా మాల విరమణ
## - దర్శనం అయ్యేలా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ

**కొండగట్టు (మన వెలుగు) ఏప్రిల్ 12 :**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు, ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ, రాత్రి వేళల్లో కూడా పటిష్టమైన బందోబస్తు ఉండేలా, అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అంతేకాక, భక్తులతో స్వయంగా మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో ప్రజల భద్రతే ముఖ్యమని, అన్ని విభాగాల సమన్వయంతో హనుమాన్ జయంతిని శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బెట్టింగ్ నిర్వాహకుడి అరెస్ట్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 12 :**



ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం నగరంలోని లతీఫ్ కాలనీకి చెందిన షేక్ ఆసిఫ్ అలీ గత కొన్ని రోజులుగా ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ సురేష్ కుమార్, ఆరో టౌన్ ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో అర్సపల్లి బైపాస్ రోడ్డులోని ఇండియన్ పెట్రోల్ బంకులో వ్యక్తిని అరెస్ట్ చేశారు. అప్పటికే నిందితుడు ఆన్ లైన్ లో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా తాను ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించడానికి నిజామాబాద్ లో కొంత మంది యువకులకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మాయ మాటలు చెప్పి వారితో ఆన్ లైన్ లో డబ్బులు వసూలు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ ఆడించేవాడినని ఆసిఫ్ ఆలీ ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సురేష్ కుమార్ తెలిపారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై ఏసీపీకి వినతి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 12 :**




ఈ నెల 14న నగరంలోని వర్ని చౌరస్తా లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలని వర్ని రోడ్డు మాల సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ ఏసిపి కి, రెండో టౌన్ ఎస్సై కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి సానుకూలంగా స్పందిస్తూ జయంతి ఉత్సవాలు జరుపుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు, సోమవారం ఉదయం 9 గంటలకు పంచశీల పథకావిష్కరణ, సాయంత్రం 6 గంటలకు జయంతి ఉత్సవాల సందర్భంగా సమావేశం ఉంటుందని

# కేటీఆర్ హైడ్రోజన్ బాంబు కాదు కనీసం ఉల్లిగడ్డ బాంబు కూడా కాదు

- గాంధీ భవన్ ప్రెస్ మీట్ లో మాట్లాడిన: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలి
- కేటీఆర్ ఇచ్చిన డెడ్ లైన్ దాటింది.
- కేటీఆర్ కొండంత రాగం తీసి పాట కూడా పాడలేదు..




హైడ్రోజన్ బాంబు కాదు కనీసం ఉల్లిగడ్డ బాంబు కూడా పేలలేదనీ
ప్రభుత్వం మీద కేటీఆర్ బురద చల్లుతున్నారు.
కేటీఆర్ మాట్లాడే మాటలకు అర్థం పర్థం లేదన్నారు
గ్రౌండ్ వర్క్ లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారన్నారు
Icici రుణం ఇచ్చిందని కెటిఆర్ అన్నారు. Tsiic ఫేస్ వాల్యూ చూసి 37 మంది బాండ్లు కొన్నారు. కొనుకున్న బాండ్ల పైసలు అన్ని icici లో పడతాయి. ఆ విధంగానే డబ్బులు %ఆఎఆఎఆ% లో పడ్డాయి. నిన్న కేటీఆర్ భూమి విలువ 5200కోట్లు అంటారు.. కేటీఆర్ శిష్యుడు 20,000 కోట్లు అంటారు..ఎవరి మాట నమ్మాలి..కేటీఆర్ నిన్న బేస్ లెస్ ప్రెస్ మీట్ పెట్టారు. లిటికేషన్ బ్యాంక్ కు Icici బ్యాంక్ లోన్ ఎలా ఇచ్చింది అని కేటీఆర్ అడిగారనీicici బ్యాంక్ లోన్ ఇవ్వలేదు బాండ్ల ద్వారా వచ్చిన డబ్బులు మాత్రమే మాకు ఇచ్చింది..అవ్వి hcu భూములు కావు,అటవీ భూములు కావని ఈ విషయం ద్వారా తేటతెల్లం అయ్యింది. సామాన్య ప్రజలను తప్పుతోవ పట్టించాలని చెప్పిన మాటలే తప్ప అందులో ఏ మాత్రం నిజం లేదు. హైదరాబాద్ లో జూ ఉంది అంటే నమ్ముతారు..కానీ అడవి ఉంది అంటే ఎవరు నమ్ముతారు చెప్పండన్నారుపేద ప్రజలు సన్నబియ్యం తింటే brs వాళ్ళు ఓర్చుకోవడం లేదు. Brs నాయకులు తెలంగాణ ను కుక్కలు చింపిన విస్తారాకు చేశారు..ఆ విస్తరాకును కుట్టి అందులో సన్న బియ్యం అన్నం పెడుతుంటే brs వాళ్ళు ఓర్చుకోలేక పోతున్నారనీBrs వాళ్ళు పెట్టే ప్రెస్ మీట్ లను జనాలు నమ్మకండి...వాళ్ళు అబద్ధాలు చెపుతున్నారన్నారుప్రభుత్వం ప్రారంభిస్తున్న పథకాల్లో పాల్గొనండి..అక్కడ ఏమైనా తప్పులు జరిగితే మా దృష్టికి తీసుకురండి సమస్య పరిష్కారం చేస్తాము..నెక్స్ట్ ఎపిసోడ్ లో అయిన బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలి. హైడ్రోజన్ బాంబు కాదు కనీసం ఉల్లిగడ్డ బాంబు కూడా పేలలేదుప్రభుత్వం మీద కేటీఆర్ బురద చల్లుతున్నారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు అర్థం పర్థం లేదు. గ్రౌండ్ వర్క్ లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారన్నారుIcici రుణం ఇచ్చిందని కెటిఆర్ అన్నారు. Icici ఫేస్ వాల్యూ చూసి 37 మంది బాండ్లు కొన్నారు. కొనుకున్న బాండ్ల పైసలు అన్ని icici లో పడతాయి. ఆ విధంగానే డబ్బులు icici లో పడ్డాయి. నిన్న కేటీఆర్ భూమి విలువ 5200కోట్లు అంటారు.. కేటీఆర్ శిష్యుడు 20,000 కోట్లు అంటారు..ఎవరి మాట నమ్మాలి..కేటీఆర్ నిన్న బేస్ లెస్ ప్రెస్ మీట్ పెట్టారు. లిటికేషన్ బ్యాంక్ కు Icici బ్యాంక్ లోన్ ఎలా ఇచ్చింది అని కేటీఆర్ అడిగారు..icici బ్యాంక్ లోన్ ఇవ్వలేదు బాండ్ల ద్వారా వచ్చిన డబ్బులు మాత్రమే మాకు ఇచ్చిందన్నారుఅవ్వి hcu భూములు కావు,అటవీ భూములు కావని ఈ విషయం ద్వారా తేటతెల్లం అయ్యింది. సామాన్య ప్రజలను తప్పుతోవ పట్టించాలని చెప్పిన మాటలే తప్ప అందులో ఏ మాత్రం నిజం లేదనీహైదరాబాద్ లో జూ ఉంది అంటే నమ్ముతారు..కానీ అడవి ఉంది అంటే ఎవరు నమ్ముతారు చెప్పండి..పేద ప్రజలు సన్నబియ్యం తింటే brs వాళ్ళు ఓర్చుకోవడం లేదన్నారుBrs నాయకులు తెలంగాణ ను కుక్కలు చింపిన విస్తారాకు చేశారు..ఆ విస్తరాకును కుట్టి అందులో సన్న బియ్యం అన్నం పెడుతుంటే brs వాళ్ళు ఓర్చుకోలేక పోతున్నారు. Brs వాళ్ళు పెట్టే ప్రెస్ మీట్ లను జనాలు నమ్మకండి...వాళ్ళు అబద్ధాలు చెపుతున్నారు..ప్రభుత్వం ప్రారంభిస్తున్న పథకాల్లో పాల్గొనండి..అక్కడ ఏమైనా తప్పులు జరిగితే మా దృష్టికి తీసుకురండి సమస్య పరిష్కారం చేస్తాము..నెక్స్ట్ ఎపిసోడ్ లో అయిన బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలన్నారు

# శాంతి చర్చలకు కేంద్రం సిద్ధం కావాలి

- మీడియాతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇందుకు సిద్ధంగా లేనట్లుగా వ్యవహరిస్తోందని కూనంనేని సాంబశివరావు అగ్రహాం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలకు మనుషులను చంపే అధికారం లేదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం మాత్రమే శిక్షించాలని, కేంద్ర బలగాల ద్వారా మావోయిస్టులను వేటాడి, వెంటాడి చంపడం సరైందికాదన్నారు. మావోస్టులతో చర్చలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన వాతావరణ కల్పించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలివేసి మత ప్రాదిపదికన విభజన రాజకీయాలతో పాటు రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు పాల్పడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశానికే బిజెపి ప్రమాదకరంగా మారిందని, ప్రజలంతా ఏకమై రాజకీయంగా ఆ పార్టీకి బుద్ది చెప్పాల్సిన సమయం అసన్నమైందన్నారు. హైదరాబాద్ సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్ శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన మాట్లాడారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో వేల సంవత్సరాలుగా చరిత్రలో విభిన్నమైన సంప్రాదాయాలు, సంస్కృతులు ఉన్నాయని వీటి మధ్య చిచ్చులుపెడుతూ బిజెపి మతాన్ని రెచ్చగొట్టి ఓట్ల ద్వారా గద్దెనెక్కుతోందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించడం సరైంది కాదన్నారు. మతాల ఆధారంగా ఎవరి ధార్మిక సంస్థలు వారికి ఉన్నాయని, వాటిలో ప్రభుత్వం కలుగజేసుకోవడం ఎంతమాత్రం సరికాదన్నారు. ఒకవేళ వక్ఫ్ బోర్డులో, భూములలో అక్రమాలు చోటుచేసుకుంటే వాటిని ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారమే సరిదిద్దవచ్చన్నారు. చట్ట సవరణ పేరుతో వక్ఫ్ బోర్డులో ఇతర సామాజికవర్గాల వారిని సభ్యులు చేర్చడం వెనక ఏదో కుట్ర దాగుందని అనుమానం వ్యక్తం అవుతోందన్నారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదే

బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని కూనంనేని సాంబశివరావు




స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి సుప్రీంకోర్టు అభ్యంతరాలు ఉన్న నేపథ్యంలో బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తద్వారా తరతరాలుగా వెనకబాటుకు గురైన బిసి అణగారిన వర్గాలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ శాసనసభలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును తీసుకురావడం జరిగిందని, దీనికి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రమేనని ఆయన స్పష్టం చేశారు.

దక్షిణాది రాష్ట్రాలు భారత్ లో భాగం కాదా?

పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో చేయాల్సివస్తే అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం చేయాల్సిందేనని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. అప్పటీ కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రించడంలో అగ్ర భాగంలో ఉన్న నేపథ్యంలో జనాభా ప్రతిపాదినక పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం త్రిభాషా సిద్ధాంతంతో ఘర్షణలు సృష్టించి రెచ్చగొడుతూ ఎప్పటికీ తామే అధికారంలో ఉండేలా కుట్ర పన్నుతోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలు భారతదేశంలో భాగం కాదా అని సాంబశివరావు ప్రశ్నించారు. బిజెపి వారికి హిందీ భాషపై ప్రేమలేదని, కేవలం అధికారం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతూ రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు పాల్పడుతోందని మండిపడ్డారు.

కేంద్రం తక్షణం తెలంగాణాకు నిధులు విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయి కోలుకోలేని పరిస్థితి ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇచ్చి ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణాపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తోందని, ఇది సరైంది కాదన్నారు. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఇందుకు బిజెపి రాష్ట్ర నేతలు కూడా సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత బిఆర్ ఎస్ సర్కారే కారణమని, బిఆర్ ఎస్ తప్పుడు విధానాల వల్లే రాష్ట్రానికి ఈ గతి పట్టిందని కూనంనేని సాంబశివరావు విమర్శించారు.

బిఆర్ఎస్ తో కలిసి పనిచేసే అలోచన లేదు

బిఆర్ఎస్ తో కలిసి పనిచేసే అలోచన సిపిఐకి లేదని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లపై కవిత బిజెపిపై యుద్ధం చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ సర్కార్ ప్రభుత్వ భూములు అమ్మడం సరైంది కాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రభుత్వం చర్చలు జరపడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయం వ్యవహారంలో బిజెపి ఎంపి ఎవరు ఉన్నారో మాజీ మంత్రి కె.తారకరామారావు బయటపెట్టాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. గత సిఎం కె.చంద్రశేఖరరావు హాయంలో ఆర్ సింగరేణి లాంటి సంస్థల్లో యూనియన్లు లేకుండా చేయాలని ప్రయత్నం చేశారన్నారు. ఆర్ టి సి సింగరేణి, జెన్ కో లాంటి సంస్థల్లో కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారంతా సమ్మెలు చేయకుండా ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరపాలని, ఆ సంస్థలను కాపాడుకోవాలన్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో నిషేధ ఆజ్ఞలను ఎత్తివేయాలని కోరారు. కాంగ్రెస్ స్నేహ బంధం కొనసాగిస్తూనే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.

కేంద్ర ప్రభుత్వం చివరకు రైతుల పంటలను కూడా అదాని, అంబానీలకు అప్పగించేందుకు జాతీయ మార్కెట్ విధానాన్ని తీసుకువస్తోందని, ఇది రైతులను విచ్ఛిన్నం చేసే కుట్ర అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గ్యాస్ సీలిండర్ రూ.50లు పెంచడం దుర్మార్గమైన చర్య అని, తక్షణమే గ్యాస్ సిలిండర్ పెంచిన రూ.50లను ధరలను ఉపసంహారించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ప్రాక్టికల్స్ ను బహిష్కరించిన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 12 :** ఈనెల 16నుండి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరిగే ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు ప్రైవేట్ కళాశాల మేనేజ్ మెంట్ అసోసియేషన్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంబోజి హరిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ విషయమై నిరసనను తెలిపాయని అన్నారు. దాంట్లో భాగంగా పలుమార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంఘ ప్రతినిధుల ద్వారా కళాశాలల ఇబ్బందులను, గోడు ను విన్నవించామన్నాయి. దానితోపాటు నేరుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో కూడా పలుమార్లు చర్చలు జరిపినా గాని ఫలితం మాత్రం శూన్యం అని తెలిపాయి. రియంబర్స్మెంట్ విషయంలో వారు చేస్తున్న జాప్యం వలన ప్రైవేట్ కళాశాలల అద్దె చెల్లించలేక,లెక్చరర్ ల జీతభత్యాలు ఇవ్వలేక యాజమాన్యాల బ్రతుకులు అగమ్యగోచరంగా మారాయన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి పట్ల నిరసిస్తూ ఏమి చేయాలో తెలియని దయాన స్థితిలో బహిస్కరణనే మార్గమని నిర్ణయించుకున్నామని తెలిపాయి. అందుకు గాను ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా మా కళాశాలలో ఈనెల 16 నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నామని తెలిపాయి.

## లారీ, కంటైనర్ ఎదురెదురుగా ఢీ

- డ్రైవర్ కు తీవ్ర గాయాలు







**మెట్ పల్లి (మన వెలుగు) ఏప్రిల్ 12 :** శనివారం తెల్లవారుజామున లారీ,కంటైనర్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో లారీ డ్రైవర్ క్యాబిన్ లో చిక్కుకున్నాడు. స్థానికుల సహాయంతో పోలీసులు అతన్ని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ నుండి మహారాష్టకు లోడ్ తీసుకొని వెళుతుండగా మెట్ పల్లి సమీపంలో లారీ, కంటైనర్ ఢీకొన్నాయి. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ రమేష్ చంద్ర దాఖర్ పై చర్యలు తీసుకోవాలని ట్రాన్స్పోర్ట్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బీ ఆర్ ఎస్ అసెంబ్లీ విప్ కె .పి .వివేకానంద ప్రెస్ మీట్ ఏతెలంగాణ భవన్

నిన్న మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ అన్ని ఆధారాలతో కంచె గచ్చి బౌలి భూముల విషయం లో పదివేల కోట్ల రూపాయల ఆర్థిక అవకతవకలు జరిగిందని నిరూపించారనీ..కే టీ ఆర్ ప్రశ్నలకు కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పలేకపోయారన్నారు..ప్రభుత్వం ఈ వ్యవహారం లో పీకల లోతు ఇరుక్కుపోయిందనీ..పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అవగాహన లేకుండా వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడారనీ ..పీసీసీ అధ్యక్షులు గతంలో తమ సీఎం లు తప్పు చేస్తే దారిలో పెట్టేవారు .ప్రభుత్వాన్ని దారిలో పెట్టేవారు ..మహేష్ గౌడ్ మాత్రం డమ్మీ పీసీసీ అధ్యక్షుడిగా మారారన్నారు

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి







తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా 2వ మహాసభ రాజేందర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం. ఏ.ఆర్.దేవరాజ్ భవన్ లో శనివారం రోజున జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.రవిచంద్రన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఏసురత్నం హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. మాహసభకు ముందు ఏఐటీయుసీ జండా ఆవిష్కరణ కామ్రేడ్స్ యేసురత్నం ఆవిష్కరించారు. ఈ రెండో మహాసభలో అధ్యక్ష కార్యదర్శులు ప్రసంగిస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కార్మికులు మరణిస్తే దహన సంస్కరణ ఖర్చుకు రూపాయలు పెంచాలని కార్మికులకు పనిముట్లు చెప్పులు నూనె సబ్బు బట్టలు కుట్టు కూలీలు ఇవ్వాలని మున్సిపాలిటీలో జనాభాకు అనుగుణంగా సిబ్బందిని పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ మహాసభలో మున్సిపల్ సంఘం రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సక్రునాయక్, ఉపాధ్యక్షులు టి.ఆనంద్, కిషన్ నాయ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మదిలేటి, ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, డిప్యూటీ జర్నల్ సెక్రటరీ పరమేష్, సహాయ కార్యదర్శిలు, సంజీవ, సంతోష, జిల్లా కార్యవర్గం 9 మంది తోటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు కే రామస్వామి, ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, కే.నరసింహారెడ్డి, తోపాటు కార్మికులు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత మదిలేటి వహించారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నా స్థానంలో ఆమెను తీసుకోవడం నాకేం నచ్చలేదు – హీరోయిన్ అసహనం

నటుడు ఆయుష్మాన్ ఖురానా , నటి నుస్రత్ బరుచా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డ్రీమ్ గర్ల్'. ఈ సినిమాతోనే నుస్రత్ కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్నారు. దీనికి సీక్వెల్‌గా రూపొందిన 'డ్రీమ్ గర్ల్ 2' )లో హీరోయిన్‌గా తనకి బదులు నటి అనన్య పాండేను ఎంచుకోవడంపై తాజాగా నుస్రత్ స్పందించారు. తన స్థానంలో మరో నటిని ఎంపికి చేయడంపై ఆమె అసహనం వ్యక్తంచేశారు. టీమ్ నిర్ణయాన్ని తప్పుపడుతూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు."టీమ్ నిర్ణయం నన్నెంతో బాధించింది. తొలి భాగంలో నటించిన నటీనటులందరూ సీక్వెల్‌లోనూ యాక్ట్ చేశారు. కేవలం హీరోయిన్ పాత్రలోనే నాకు బదులు వేరే నటిని తీసుకున్నారు. ఈ విషయాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేకపోయా. అలా అని టీమ్‌తో నేనేమీ యుద్ధం చేయలేదు. ఎందుకంటే, ఆ రోల్ నేనే చేస్తానని పోరాటం చేసినంత మాత్రాన పరిస్థితులు ఏమీ మారవు కదా. ఒకవేళ నన్ను ఎందుకు తీసుకోవడం లేదని అడిగితే.. తమకు నేను అవసరం లేదని వాళ్లు సమాధానం చెబుతారు. వాళ్లు ఏం చెబుతారో కూడా నాకు తెలిసినప్పుడు ప్రశ్నించి ఏం లాభం. అందుకే ఈ విషయంపై నేను ఎవరితోనూ మాట్లాడలేదు. ఏది ఏమైనా తమ సినిమాలో ఎవరిని పెట్టుకోవాలి? ఎవరిని తీసుకోకూడదు? అనేది పూర్తిగా మేకర్స్‌పై ఆధారపడి ఉంటుంది. వాళ్ల ఇష్టాన్ని మనం ప్రశ్నించడానికి లేదు కదా" అని నుస్రత్ బదులిచ్చారు.ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే నటించిన 'డ్రీమ్ గర్ల్ 2' 2023లో విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం మంచి వసూళ్లు రాబట్టింది. సీక్వెల్‌లో అనన్యని ఎంపిక చేసుకోవడంపై గతంలో ఆయుష్మాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "స్క్రిప్ట్‌కు అనుగుణంగానే ఆమెను ఈ కథలోకి తీసుకున్నాం. పార్ట్ 1తో పోలిస్తే సీక్వెల్‌లో హీరోయిన్ రోల్ చాలా సరదాగా ఉంటుంది. ఆ పాత్రకు ఆమె అయితేనే న్యాయం చేయగలదని మేకర్స్ భావించారు" అని తెలిపారు.




## మేరే దిల్‌రూబా

ఈ మధ్యకాలంలో 'వా నువ్వు కావాలయ్యా', 'ఆజ్ కీ రాత్' లాంటి పాటలతో కుర్రకారుని ఉర్రూతలూగిస్తూనే.. మరోవైపు 'ఓదెల 2' లాంటి శక్తిమంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతోంది కథానాయిక తమన్నా. ఇప్పుడామె మరో ప్రత్యేక గీతంతో మురిపించనుంది. బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రైడ్ 2'. రాజ్‌కుమార్ గుప్తా దీన్ని తెరకెక్కిస్తున్నారు. మే 1న విడుదల కానుందీ చిత్రం. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా ఈ సినిమాలోని ప్రత్యేక గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. 'మేరే దిల్‌రూబా.. మేరే నషా..' అంటూ సాగుతున్న ఈ పాటలో తమన్నా తన స్టెప్పులతో సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ గీతాన్ని జాస్మిన్ సాండ్లాస్, సాచెట్ టాండన్ ఆలపించారు. రితేశ్ దేశ్‌ముఖ్, వాణీ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## అనుకున్న సమయానికే 'వీరమల్లు'

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్, బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషించారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎం.రత్నం సమర్పకులు. ఈ చిత్రం మే 9న రానుంది. రీరికార్డింగ్, డబ్బింగ్, విజువల్ ఎఫెక్ట్స్‌కి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. "మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే విప్లవం లాంటి కథ ఇది. చారిత్రక యోధుడు వీరమల్లుగా పవన్‌కల్యాణ్ నటిస్తున్నారు. కరోనాతోపాటు, పవన్‌కల్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ ఎ.ఎం.జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతల్ని చేపట్టి రాజీపడకుండా చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. అనుకున్న సమయానికే ఈ సినిమాని తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామ"ని సినీ వర్గాలు స్పష్టం చేశాయి



## 'గుడ్ బ్యాడ్ అగ్లీ'.. ఎంతో ఆనందంగా ఉంది: ప్రియా ప్రకాశ్ వారియర్

అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' . ఇందులో నిత్య పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు నటి ప్రియా ప్రకాశ్ వారియర్ . ఆమె పాత్రకు ముఖ్యంగా 'తొట్టు తొట్టు' పాటలో డ్యాన్స్‌కు విశేష స్పందన వస్తోంది. దీనిపై ప్రియా ప్రకాశ్ వారియర్ ఆనందం వ్యక్తంచేశారు. సినీప్రియుల నుంచి వస్తోన్న రియాక్షన్స్ చూస్తుంటే సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తాను ఎంతగానో అభిమానించే అజిత్ చిత్రంలో భాగం కావడాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు.'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రీకరణ సమయంలో దిగిన పలు ఫొటోలను ఆమె సోషల్‌మీడియా వేదికగా షేర్ చేశారు. "ఎక్కడ ప్రారంభించాలో తెలియడం లేదు. నా ఆనందాన్ని మీతో పంచుకోవాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నా. అజిత్ సర్.. మీరంటే నాకెంత అభిమానమో చెప్పడానికి మాటలు సరిపోవడం లేదు. ఫస్ట్ డే నుంచి షూట్ చివరి రోజు వరకూ మీరెంతో సపోర్ట్ చేశారు. నేను కూడా టీమ్‌లో భాగమేననే భావన కలిగించేలా ధైర్యం చెప్పారు. సెట్‌లో ఎవరూ ఇబ్బందిపడకుండా ఉండేలా మీరు అందరితో కలివిడిగా ఉండేవారు. షిప్‌లో షూట్ చేసిన రోజులను నేను ఎప్పటికీ మర్చిపోలేను. మనమంతా కలిసి భోజనం చేయడం.. సరదాగా జోకులు వేసుకోవడం.. ఎంతో నచ్చింది. మీలాంటి మంచి వ్యక్తిని ఎప్పుడూ కలవలేదు. కుటుంబం, కార్లు, రేస్, ట్రావెలింగ్ గురించి మాట్లాడేటప్పుడు మీ కళ్లలో కనిపించే ఆ మెరుపు అందరినీ ఆకర్షిస్తుంది. వృత్తిపై మీకున్న నిబద్ధత, సహనం, నాలాంటి ఎంతోమంది కొత్తతరం నటీనటులకు స్ఫూర్తి. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే లక్షణాన్ని మీ నుంచి నేర్చుకున్నా. 'తుట్టు తుట్టు' పాటలో మీతో కలిసి వర్క్ చేయడం నాకెంతో ప్రత్యేకంగా అనిపించింది" అని ఆమె రాసుకొచ్చారు.'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. అజిత్ నటన, మాస్ ఎలివేషన్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. త్రిష ఈ చిత్రంలో కథానాయికగా నటించారు. అర్జున్ దాస్ విలన్‌గా కనిపించారు.

## కేన్స్‌లో 'జాన్వీ' చిత్రం



'ధడక్' సినిమాలో ప్రేమికులుగా కనిపించి హిట్ జోడీ అనిపించుకున్నారు బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ , ఇషాన్ ఖట్టర్. ఈ విజయవంతమైన కలయికలో రాబోతున్న చిత్రం 'హోమ్ బౌండ్' . నీరజ్ ఘైవాన్ దీన్ని తెరకెక్కించారు. విశాల్ జెత్వా కీలక పాత్ర పోషించారు. కరణ్ జోహార్ నిర్మించారు. తాజాగా ఈ చిత్రం ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైనట్లు తెలిపింది చిత్రబృందం. మే 13నుంచి 24వరకు జరగనున్న ఈ వేడుకలో 'అన్ సర్టైన్ రిగార్డ్' విభాగంలో ఈ చిత్రం ప్రదర్శితం కానుంది. ఈ విభాగంలో వివిధ దేశాలకు చెందిన 15 చిత్రాలు ప్రదర్శితం కానున్నాయి. ఈ సందర్భంగా ఈ విషయంపై ఆనందం వ్యక్తం చేస్తూ నిర్మాత కరణ్ జోహార్ ఓ పోస్ట్ పెట్టారు."భారతీయ సినిమా శక్తికి నిదర్శనం 'హోమ్‌బౌండ్' చిత్రం. మన దేశ కథల గొప్పతనం ప్రపంచానికి తెలుస్తోంది. ఈ సినిమాతో మరోసారి కేన్స్ చిత్రోత్సవాల్లో అడుగుపెట్టబోతున్న దర్శకుడు నీరజ్‌కు అభినందనలు" అని పేర్కొన్నారు. "భారతీయ సినిమా ప్రపంచాన్ని ఆకర్షించే క్షణాలివి. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మన భారతీయ సినిమా సందడి చేయడానికి సిద్ధమైనందుకు సంతోషంగా ఉంది. ఇది మా బృందానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నా. 'హోమ్‌బౌండ్'ను మీ అందరి ముందు తీసుకురావడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది జాన్వీ కపూర్. హైదరాబాద్‌కు చెందిన దర్శకుడు నీరజ్.. ఇప్పటికే 'మసాన్' అనే సినిమాతో కేన్స్‌లో సందడి చేశారు. ఈ ఏడాది కేన్స్‌కు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రం ఆయన తెరకెక్కించిందే కావడం విశేషం.

## 'సారంగపాణి జాతకం' మరోవారం వెనక్కి.. కొత్త విడుదల తేదీ ఇదే..

ప్రియదర్శి కథానాయకుడిగా దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న చిత్రం 'సారంగపాణి జాతకం' . రూప కొడువాయూర్ హీరోయిన్. తాజాగా ఈ సినిమా మరోసారి వాయిదా పడింది. ఏప్రిల్ 18న విడుదల కావాల్సిన ఈ సినిమా ఏప్రిల్ 25న రానున్నట్లు తెలుపుతూ టీమ్ పోస్టర్ విడుదల చేసింది. 'అన్ని వయసుల వారిని అలరించే అచ్చమైన తెలుగు సినిమా' అని తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. గతేడాది డిసెంబర్ 24న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 18కు వాయిదా వేశారు. తాజాగా మరో వారం వెనక్కి వెళ్తున్నట్లు తెలిపారు.మనిషి భవిష్యత్తు అతడి చేతి రేఖల్లో ఉంటుందా? లేక అతడి చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు సమాధానంగా రూపొందుతున్న చిత్రమిది. తన నమ్మకాలు, తను ఇష్టపడిన అమ్మాయి ప్రేమ మధ్య కొట్టుమిట్టాడిన ఓ యువకుడి కథతో తెరకెక్కుతోంది.

